తొలిరోజు నామినేషన్లు నిల్

చిల్లకూరు: మండలంలోని చేడిమాల పంచాయతీ రెండో వార్డు సభ్యుడి ఎన్నికకు సంబంధించి తొలి రోజున ఒక నామినేషన్ కూడా దాఖలు కాలేదు. చేడిమాల సచివాలయంలో నామినేషన్లు స్వీకరించేందుకు ఏర్పాట్లు చేయించామని, తొలి రోజు ఒక నామినేషన్ కూడా దాఖాలు కాలేదని ఎన్నికల అధికారి, చిల్లకూరు ఏఓ గూడూరు భవాని తెలిపారు. చిల్లకూరు ఎస్ఐ గోపాల్ చేడిమాలలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఎన్నికల అధికారి భవానితో ఎన్నికల నిర్వహణపై చర్చించారు.

అర్హులందరికీ పథకాలు

ఓజిలి: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలని డీఎల్‌డీఓ వెంకటశేషయ్య అన్నారు. మండలంలోని వెంకటరెడ్డిపాళెం, ఓజిలి సచివాలయాలను మంగళవారం తనిఖీ చేశారు. ఎంపీడీఓ రజనీకాంత్, ఈఓపీఆర్డీ సిరాజ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India

ప్రాంతీయ కార్యాలయం, 2వ అంతస్తు, ఇంపీరియల్ టవర్స్, మాగుంట లేఅవుట్, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు-524003

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీసు, నెల్లూరు (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారులనుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డు క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతిలో వెబ్‌సైట్ www.mstcecommerce.com ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీసు, నెల్లూరుకి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ& ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు తేది.24.08.2023న ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర దిగువ తెలుపబడినవి.

ఏకె నగర్ బ్రాంచ్-2

1 ఋణగ్రహీత/తనఖాదారు : శ్రీ యుగంధర్ కురిచెడు, తండ్రి : బ్రహ్మయ్య, డి.నెం.25-2-2032, ఎస్‌జెఓ కాలనీ, బివి నగర్, నెల్లూరు-524004
సహ-ఋణగ్రహీత : శ్రీమతి దోమరాజు సురేఖ, భర్త : యుగంధర్ కురిచెడు, డి.నెం.25-2-2032, ఎస్‌జెఓ కాలనీ, బివి నగర్, నెల్లూరు-524004
బకాయి మొత్తం : తేది.30-06-2023 నాటికి రూ.18,55,816.91 పై (అక్షరాల పద్దెనిమిది లక్షల యాభై ఐదు వేల ఎనిమిది వందల పదహారు రూపాయల తొంభై ఒక్క పైసలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఖర్చులతో సహా.
స్థిరాస్తి యొక్క సంక్షిప్త వివరములు : ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, ఉమ్మారెడ్డిగుంట ఏరియా, కొత్త డోర్ నెం.2032, ప్లాట్ నెం.182 కు తూర్పు వైపు, డి.నెం.1527 దగ్గర, మున్సిపల్ వార్డు నెం.25-2, ఎ బ్లాక్, సర్వే నెం.2066 వద్ద 16 అంకణములు 48 చ॥అ॥లు లేదా 111.483 చ॥మీ॥లలో 8 అంకణములు లేదా 576 చ॥అ॥ల విస్తీర్ణంలో అసంపూర్తిగా నిర్మించబడిన ఆర్‌సిసి రూఫ్ భవనం యావత్తు ఆస్తి శ్రీ యుగంధర్ కురిచెడు గారికి చెందినది.
హద్దులు : ఉత్తరం : లేఅవుట్ రోడ్, తూర్పు : ప్లాట్ నెం.183, దక్షిణం : ప్లాట్ నెం.188, పడమర : శ్రీ యుగంధర్ కురిచెడు గారికి చెందిన ఇల్లు మరియు స్థలం.
రిజర్వు ధర : రూ.39,10,000/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల పదివేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ.3,91,000/- (అక్షరాల మూడు లక్షల తొంభై ఒక వెయ్యి రూపాయలు మాత్రమే)

2 ఋణగ్రహీత/తనఖాదారు : శ్రీ నల్లగట్ల శ్రీనివాసులు, తండ్రి: వెంకటయ్య, డి.నెం.27-7-789, అనమాల వీధి, 2వ లైను, బీసికెసి కళ్యాణ మండపం, ఏసి నగర్, నెల్లూరు-524003
ఋణగ్రహీత/తనఖాదారు : : శ్రీమతి నల్లగట్ల ప్రమీల, భర్త: నల్లగట్ల శ్రీనివాసులు, డి.నెం.27-7-789, అనమాల వీధి, 2వ లైను, బీసికెసి కళ్యాణ మండపం, ఏసి నగర్, నెల్లూరు-524003
మరియు సహా-పూచీదారు : వంబేరు ప్రేమ్ కుమార్ రెడ్డి, తండ్రి: పెంచల రెడ్డి, ఫ్లాట్ నెం.503, సులోచనా రెసిడెన్సీ, రాజా కాంప్లెక్స్ దగ్గర, బివి నగర్, నెల్లూరు-524004.
బకాయి మొత్తం: తేది.30.06.2023 రూ.31,41,577.32 పై (అక్షరాల ముప్పై ఒక్క లక్షల నలభై ఒక్క వేల ఐదు వందల డెబ్బై ఏడు రూపాయల ముప్పై రెండు పైసలు మాత్రమే) + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా.
స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్, స్టోన్‌హౌస్‌పేట యస్ఆర్ఓ, వావిలేటిపాడు ఏరియా లోని, ప్లాటు నెం.9, 10, 11 మరియు 12, నెల్లూరు నిజాం ఎస్టేట్, ఎల్.పి.నెం. 175/52007/ఆర్ఓ, సర్వే నెం.లు 250, 251-1, 251-2, 261-1, 261-2, 256-1 లలోని మొత్తం విస్తీర్ణం 1066.66 చ.గ.లలో యుస్ఏవి హైట్స్ అపార్ట్‌మెంట్ నందు 32 చ.గ.ల అవిభాజ్యపు వాటాతో, 1786 చ.అ.లు ప్లింత్ ఏరియా మరియు స్టిల్ట్‌లో 80 అ.లు కార్ పార్కింగ్‌లతో 3వ అంతస్తు లోని ఆర్‌సిసి రెసిడెన్షియల్ ఫ్లాటు నెం.304 యావద్దాస్తి శ్రీ నల్లగట్ల శ్రీనివాసులు మరియు నల్లగట్ల ప్రమీల గార్లకు చెందినది.
ప్లాటునకు హద్దులు : తూర్పు : లే అవుట్ రోడ్డు, పడమర : లేఅవుట్ రోడ్డు, ఉత్తరం : లే అవుట్ రోడ్డు, దక్షిణం : ప్లాటు నెం.8 & 13.
ఫ్లాటునకు హద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు కారిడార్, దక్షిణం : ఉమ్మడి వరండా పడమర : ఓపెన్ టు స్కై కొంతమేర మరియు ఓపెన్ టు కారిడార్, కొంతమేర.
రిజర్వు ధర : రూ.15,30,000/- (అక్షరాల పదిహేను లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ.1,53,000/- (అక్షరాల ఒక లక్ష యాభై మూడు వేల రూపాయలు మాత్రమే)

3 ఋణగ్రహీత/తనఖాదారు: శ్రీ వంబేరు ప్రేమ్ కుమార్ రెడ్డి, తండ్రి: పెంచల రెడ్డి, ఫ్లాట్ నెం.503, సులోచనా రెసిడెన్సీ, రాజా కాంప్లెక్స్ దగ్గర, బివి నగర్, నెల్లూరు-524004.
హామీదారు: శ్రీమతి వంబేరు మంజుల, భర్త: శ్రీ వంబేరు ప్రేమ్ కుమార్ రెడ్డి, ఫ్లాట్ నెం.503, సులోచనా రెసిడెన్సీ, రాజా కాంప్లెక్స్ దగ్గర, బివి నగర్, నెల్లూరు-524004.
మరియు సహా-పూచీదారు : శ్రీ నల్లగట్ల శ్రీనివాసులు, తండ్రి: వెంకటయ్య, డి.నెం.27-7-789, అనమాల వీధి, 2వ లైను, బీసికెసి కళ్యాణ మండపం, ఏసి నగర్, నెల్లూరు-524003
బకాయి మొత్తం : తేది.30.06.2023 రూ.20,46,982.98 పై. (అక్షరాల ఇరవై లక్షల నలభై ఆరు వేల తొమ్మిది వందల ఎనభై రెండు రూపాయల తొంభై ఎనిమిది పైసలు మాత్రమే) + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా.
స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్, స్టోన్‌హౌస్‌పేట యస్ఆర్ఓ, వావిలేటిపాడు ఏరియా లోని, ప్లాటు నెం.9, 10, 11 మరియు 12, నెల్లూరు నిజాం ఎస్టేట్, ఎల్.పి.నెం. 175/52007/ఆర్ఓ, సర్వే నెం.లు 250, 251/1, 251/2, 261/1, 261/2, 256/1 లలోని మొత్తం విస్తీర్ణం 133 అంకణములు 24 చ॥అ॥ లేదా 1066.66 చ.గ.లలో యుస్ఏవి హైట్స్ అపార్ట్‌మెంట్ నందు 4 అంకణములు లేదా 32 చ.గ.ల అవిభాజ్యపు వాటాతో, 1157 చ.అ.లు ప్లింత్ ఏరియా మరియు స్టిల్ట్‌లో 80 అ.లు కార్ పార్కింగ్‌లతో 3వ అంతస్తు లోని ఆర్‌సిసి రెసిడెన్షియల్ ఫ్లాటు నెం.302 యావద్దాస్తి శ్రీ వంబేరు ప్రేమ్ కుమార్ రెడ్డి గార్లకు చెందినది.
ప్లాటునకు హద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం.8 మరియు 13 తూర్పు : 33 అ॥ లేఅవుట్ రోడ్డు, దక్షిణం :33 అ॥ లేఅవుట్ రోడ్డు, పడమర : 33 అ॥ లేఅవుట్ రోడ్డు.
ఫ్లాటునకు హద్దులు : ఉత్తరం : ఉమ్మడి వరండా ఫ్లాట్ నెం.8 మరియు 13, తూర్పు : ఓపెన్ టు స్కై కొంతమేర మరియు మెట్లు కొంతమేర, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై కొంతమేర మరియు లిఫ్ట్ కొంతమేర.
రిజర్వు ధర : రూ.9,90,000/- (అక్షరాల తొమ్మిది లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ.99,000/- (అక్షరాల తొంభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే)

వేలమునకు సంబంధించిన మరిన్ని వివరముల కొరకు sarfaesi@unionbankofindia.com లేదా బ్రాంచ్ మేనేజర్ శ్రీ బి సుధీర్, ఏకె నగర్ బ్రాంచ్-2, సంప్రదించవలసిన నెం.9490455404, e-mail: ubin0811149@unionbankofindia.bank

మూలపేట బ్రాంచ్

4 ఋణగ్రహీతలు : శ్రీ గోనుగుంట ప్రసాద్, తండ్రి: వెంకట నరసయ్య, ఫ్లాట్ నెం.6, కిన్నెర టవర్స్, ఉస్మాన్‌సాహెబ్‌పేట, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు-524002.
సహ-పూచీదారులు/తనఖాదారులు: శ్రీమతి గోనుగుంట సుజన, భర్త: గోనుగుంట ప్రసాద్, ఫ్లాట్ నెం.6, కిన్నెర టవర్స్, ఉస్మాన్‌సాహెబ్‌పేట, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు-524002.
బకాయి మొత్తం : తేది.30.06.2023 రూ. 40,90,923.89 పై. (అక్షరాల నలభై లక్షల తొంభై వేల తొమ్మిది వందల ఇరవై మూడు రూపాయల ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే) + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా.
స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : నెల్లూరు సిటీ, బాలాజీ నగర్, పుట్ట విధి సందలి, వార్డు నెం.27/1లోని, సర్వే నెం.856 వద్ద ఉన్న భూమి నుండి ఇంటి ప్లాట్లుగా విభజన చేయబడిన ప్లాట్లులోని ప్లాటు నెం.57, 58 నందు డి.నెం.938తో గల 100 అంకణములు లేదా 668.9 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలము నందలి "సురేంద్ర నంద విల్లా" నందు 4.139 అంకణములు లేదా 33.122 చ.గ.లు అవిభాజ్యపు వాటాతో మూడవ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం.303, ప్లింత్ ఏరియా 1092 చ॥అ॥లు (ఉమ్మడి ఏరియాతో కలిపి) మరియు కార్‌పార్కింగ్ స్థలము 100 చ॥అ॥ శ్రీ గోనుగుంట ప్రసాద్ మరియు శ్రీమతి గోనుగుంట సుజన గారికి చెందిన యావత్తు ఆస్తి హద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం.56, తూర్పు : ప్లాట్ నెం.58-ఎ, దక్షిణం : ప్లాట్ నెం.59 పడమర: లేఅవుట్ రోడ్డు. ఫ్లాట్ హద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి వరండా.
రిజర్వు ధర : రూ.38,00,000/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ.3,80,000/- (అక్షరాల మూడు లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే)

వేలమునకు సంబంధించిన మరిన్ని వివరముల కొరకు sarfaesi@unionbankofindia.com లేదా శ్రీ బి మస్తాన్ బాబు, సీనియర్ బ్రాంచ్ మేనేజర్ & బ్రాంచ్ హెడ్, మూలపేట బ్రాంచ్, సంప్రదించవలసిన నెం.8309780333, 0861-2326680/2348247, e-mail: UBIN0808989@unionbankofindia.bank

తడ బ్రాంచ్

5 ఋణగ్రహీత/తనఖాదారు : శ్రీ ఎస్.తరుణ్ కుమార్, తండ్రి: ఆర్.నేమిచంద్, డి.నెం.9-1-46, ఫ్లాటు నెం.1బి, 1వ అంతస్తు, బ్రాహ్మిన్ స్ట్రీట్, వియస్‌యస్ ఎంటర్‌ప్రైజెస్, సూళ్ళూరుపేట, తిరుపతి-524121. ఋణగ్రహీత : శ్రీ నేమిచంద్ రూప్‌చంద్, డి.నెం.9-1-46, ఫ్లాటు నెం.1బి, 1వ అంతస్తు, బ్రాహ్మిన్ స్ట్రీట్, వియస్‌యస్ ఎంటర్‌ప్రైజెస్, సూళ్ళూరుపేట, తిరుపతి -524121.
బకాయి మొత్తం : తేది.30-06-2023 నాటికి రూ.26,73,256/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల డెబ్బై మూడు వేల రెండు వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఖర్చులతో సహా.
స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : తిరుపతి జిల్లా, తడ రెవిన్యూ మండలం, తడ, గ్రద్దగుంట పంచాయితీ మరియు గ్రామము యొక్క సర్వే నెం.25/3, 25/4, 25/5, 25/6, 26/4, 26/5, 26/6, 27/3, 27/4, 28/1బి, 28/1సి, 28/2, 29, 30/1 వద్ద గల ప్లాట్ నెం.108, 109 మరియు 110 నందలి మొత్తము 550 చ॥గ॥లు భూమిలోని అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 50 చ॥గ॥లతో ఉన్న "కె.ఏ.ఐ. శ్రీ సిటీ టౌన్ షిప్"లో ఉన్న "ఒపేరా హోమ్స్ ప్రీమియమ్ అపార్టుమెంట్స్" యొక్క మొదటి అంతస్తులో గల ఆర్‌సిసి నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.104 యొక్క ప్లింత్ ఏరియా 950 చ॥అ॥లు (ఉమ్మడి ఏరియా మరియు కార్ పార్కింగ్ ఏరియాతో కలిపి) తో గల అన్ని ఇతర అనుభోక్త హక్కులు కలిగిన ఆస్తి ఎస్.తరుణ్ కుమార్ గారి పేరున గల యావత్తు ఆస్తినకు హద్దులు : తూర్పు : 33 అ॥ల వెడల్పు లేఅవుట్ రోడ్డు, దక్షిణం : 33 అ॥ల వెడల్పు లేఅవుట్ రోడ్డు, పడమర : ప్లాట్ నెం.89,90,31 యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం : ప్లాట్ నెం.107 యొక్క ఖాళీ స్థలం ఫ్లాట్ హద్దులు: తూర్పు : ఉమ్మడి వరండా దక్షిణం : ఓపెన్ టు స్కై పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై.
రిజర్వు ధర : రూ.15,30,000/- (అక్షరాల పదిహేను లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ.1,53,000/- (అక్షరాల ఒక లక్ష యాభై మూడు వేల రూపాయలు మాత్రమే)

వేలమునకు సంబంధించిన మరిన్ని వివరముల కొరకు sarfaesi@unionbankofindia.com లేదా బ్రాంచ్ మేనేజర్ & బ్రాంచ్ హెడ్, శ్రీ బి సతీష్ కుమార్ రెడ్డి, తడ బ్రాంచ్, సంప్రదించవలసిన నెం.9704370680, ఇ-మెయిల్ : ubin0827037@unionbankofindia.bank.

నెల్లూరు మెయిన్ బ్రాంచ్ - 2

6 ఋణగ్రహీత (లు) : మెస్సర్స్ కీర్తిక ఫిల్లింగ్ స్టేషన్, సర్వే నెం.167/3 & 168/1, కాళహస్తి రోడ్, నాయుడుపేట-524126, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. మేనేజింగ్ పార్టనర్(లు) గా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు : శ్రీ తుమ్మల కిరణ్ బాబు, తండ్రి : తుమ్మల రమణయ్య, పార్టనర్ : శ్రీమతి పల్లంరెడ్డి అలియాస్ పూండ్ల సుప్రజ, భర్త : వినోద్ రెడ్డి.
తనఖాదారు(లు)/హామీదారు(లు): 1) శ్రీ తుమ్మల కిరణ్ బాబు, తండ్రి : తుమ్మల రమణయ్య, ఫ్లాటు నెం.103, ఆదిత్య నగర్, చిల్డ్రన్స్ పార్క్, నెల్లూరు-524002, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. 2) శ్రీమతి పల్లంరెడ్డి అలియాస్ పూండ్ల సుప్రజ, భర్త : వినోద్ రెడ్డి, బి.సి.కాలనీ, గుడిపల్లిపాడు గ్రామం, నెల్లూరు రూరల్ మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. 3) శ్రీ గద్దం కొండలరావు, తండ్రి : గద్దం చిన్న మాల కొండయ్య, బాలాజీనగర్, గద్దంవారిపల్లి గ్రామం, ఉదయగిరి మండలం-524226, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
బకాయి మొత్తం : తేది.30-04-2023 నాటికి రూ.2,34,44,519.47 పై (అక్షరాల రెండు కోట్ల ముప్పై నాలుగు లక్షల నలభై నాలుగు వేల ఐదు వందల పంతొమ్మిది రూపాయల నలభై ఏడు పైసలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఖర్చులతో సహా.
స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు: ఆస్తి నెం.1: ఆం.ప్ర., శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు సిటీ, నెల్లూరు బిట్-1 ఏరియా, సంజయ్‌గాంధీనగర్, 8వ వీధి, డి.నెం.25-1/2027 సమీపంలో, సర్వే నెం.1954 లోని సుమారు 35 అంకణములు లేదా 280 చ.గ.లు విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ఖాళీ స్థలము శ్రీ తుమ్మల కిరణ్ బాబు, తండ్రి : తుమ్మల రమణయ్య గారి పేరున గల ఆస్తి (డాక్యుమెంట్ నెం.142/2015, నెల్లూరు యస్ఆర్ఓ.) హద్దులు : తూర్పు : కొవూరు సుందరయ్య గారికి చెందిన స్థలము, దక్షిణం : షేక్ షర్మిల గారికి చెందిన స్థలము, పడమర : 30' అ.లు వెడల్పు రోడ్డు, ఉత్తరం : పడవల సుధాకర్ గారు ఇతరులకు అమ్మిన స్థలము.
రిజర్వు ధర : రూ.30,70,000/- (అక్షరాల ముప్పై లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ.3,07,000/- (అక్షరాల మూడు లక్షల ఏడు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి 2: ఐటమ్-1: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, ఇందుకూరిపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, గుడిపల్లిపాడు గ్రామ పంచాయితీ, గుడిపల్లిపాడు గ్రామం, పట్టా నెం.19, సర్వే నెం.292/2బి లోని ఎ.1.54 సెంట్లు విస్తీర్ణం అందలి ఎ.0.71 ½ సెంట్లు విస్తీర్ణం, సర్వే నెం.292/1ఎ లోని ఎ.3.16 సెంట్లు విస్తీర్ణం అందలి ఎ.0.11 సెంట్లు విస్తీర్ణం, మొత్తం కలిపి ఎ.0.82 ½ సెంట్లు విస్తీర్ణం అందలి ఎ.0.66 సెంట్లు విస్తీర్ణం, అందలి ఎ.0.16 ½ సెంట్లు విస్తీర్ణం మెట్ట భూమి ఆస్తి.
హద్దులు : తూర్పు : వేమారెడ్డి కోదండరామిరెడ్డి గార్డెన్, దక్షిణం : పూండ్ల సుప్రజ గారి భూమి, పడమర : బూర్ల వకుళ గారి భూమి, ఉత్తరం : రాజా గారి భూమి.
ఐటమ్-2: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, ఇందుకూరిపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, గుడిపల్లిపాడు గ్రామ పంచాయితీ, గుడిపల్లిపాడు గ్రామం, పట్టా నెం.19, సర్వే నెం.292/2బి లోని ఎ.1.54 సెంట్లు విస్తీర్ణం అందలి ఎ.0.71 ½ సెంట్లు విస్తీర్ణం, సర్వే నెం.292/1ఎ లోని ఎ.3.16 సెంట్లు విస్తీర్ణం అందలి ఎ.0.11 సెంట్లు విస్తీర్ణం, మొత్తం కలిపి ఎ.0.82 ½ సెంట్లు విస్తీర్ణం అందలి ఎ.0.66 సెంట్లు విస్తీర్ణం, అందలి తూర్పు వైపున ఎ.0.24¾ సెంట్లు లేదా 0.100 హెక్టార్లు విస్తీర్ణం మెట్ట భూమి ఆస్తి. హద్దులు: తూర్పు : వేమారెడ్డి కోదండరామిరెడ్డి గార్డెన్, దక్షిణం : రోడ్డు, పడమర : హక్కుదారులు మరియు అనుభవించు వారు స్థిరపడ్డ వారు అయిన బూర్ల వకుళ గారి పడమర వైపు మిగిలిన భూమి, ఉత్తరం : రాజా గారి భూమి. పైన రెండు ఐటమ్‌లు మొత్తం విస్తీర్ణం అనగా ఎ.0.41 ¼ సెంట్లు లేదా 249.5625 అంకణములు
రిజర్వు ధర : రూ.1,27,20,000/- (అక్షరాల ఒక కోటి ఇరవై ఏడు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ.12,72,000/- (అక్షరాల పన్నెండు లక్షల డెబ్బై రెండు వేల రూపాయలు మాత్రమే)

వేలమునకు సంబంధించిన మరిన్ని వివరముల కొరకు sarfaesi@unionbankofindia.com లేదా చీఫ్ మేనేజర్ & బ్రాంచ్ హెడ్, శ్రీ కె శ్రీనివాసరావు, నెల్లూరు మెయిన్ బ్రాంచ్ - 2 , సంప్రదించవలసిన నెం.77806 93881, 0861-2325198, ఇ-మెయిల్ : ubin0803847@unionbankofindia.bank.

వేలం తేది మరియు సమయం : 24-08-2023, ఉ॥ 11.00 గ॥ల నుండి మ॥1.00 వరకు
ధరావత్తు సమర్పించుటకు చివరి తేది : 23.08.2023 న సా.5.00 గం.ల లోపుగా

1. నమోదు సంబంధిత సందేహముల కొరకు ఇ-మెయిల్ : ibapiop@mstcecommerce.com చేయండి.
2. ధరావత్తు చెల్లింపు / వాపసు సందేహముల కొరకు ఇ-మెయిల్ : ibapifin@mstcecommerce.com చేయండి.
3. నమోదు మరియు లాగిన్ అగుటకు మరియు బిడ్డింగ్ నిబంధనలు కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp నందలి "బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ అండ్ రిజిస్ట్రేషన్" ను క్లిక్ చేయండి.
4. ఉద్దేశించిన బిడ్డర్లు "అమ్మకం ప్రకటన కాపీలు ఇ-వేలం నియమ నిబంధనలు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు సహాయకారి పత్రములు, e-Bkray - IBAPI వారి పోర్టల్ నుండి ఉచితముగా డౌన్‌లోడ్ చేసికొనవచ్చును (https://www.ibapi.in)
5. మీ మొబైల్ నెంబరు మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి మా ఇ-వేలం పోర్టల్ www.mstcecommerce.com నందు నమోదు చేసుకొనవలెను.
6. సంబంధిత కెవైసి (KYC) పత్రములు అప్‌లోడ్ చేయండి.
7. చలాను పొందండి మరియు బిడ్డరు యొక్క గ్లోబల్ ఇఎమ్‌డి వాలెట్‌కు ధరావత్తు మొత్తము బదిలీ చేయండి.
8. బిడ్‌లు వేలం తేది మరియు సమయం నందు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే సమర్పించవలెను.
9. ఒకవేళ విజేత అయిన బిడ్డరు మిగులు బిడ్ మొత్తము నియమ నిబంధనల ప్రకారం చెల్లించవలెను.
10. ఒక వేళ మీ బిడ్ అంగీకారము పొంద లేక పోయిన ఎడల MSTC యొక్క వెబ్‌సైట్ నందు మీ వాపసు అభ్యర్థన చేయండి మరియు MSTC ద్వారా మీకు నేరుగా వాపసు చేయబడును.
11. ఇ-వేలం పూర్తి నియములు మరియు అమ్మకం నిబంధనలకు మీ బిడ్స్ సమర్పించుటకు ముందుగా మరియు ఇ-వేలం అమ్మకం విధానములో పాల్గొనుటకు బిడ్డర్లు మా వెబ్‌సైట్ https://www.ibapi.inand www.unionbankofindia.co.in దర్శించవలసినదిగా సలహా ఇవ్వబడినది.
12. ఉద్దేశించిన బిడ్డరు వారి కోరిన ఎడల అధీకృత అధికారి యొక్క ముందస్తు అనుమతులు పొంది ఇ-వేలం తేది ముందుగా అమ్మకం జరుపుచు స్థిర ఆస్తులను తనిఖీ చేసికొనవచ్చును. బిడ్డర్లు తమ బిడ్లు సమర్పించుటకు ముందుగానే ఈ సెక్యూర్డు ఆస్తులను తనిఖీ చేసుకొని ఆస్తుల వివరములు మరియు నాణ్యతపై తమంతటతామే సంతృప్తి చెందవలసిన పూర్తి బాధ్యతలను కలిగి ఉండవలెను.

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.


ప్రదేశం : నెల్లూరు, తేది : 03.08.2023 — సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీసు, నెల్లూరు

కుగ్రామాల్లోనూ పథకాల అమలు



లబ్ధిదారుకు బుక్‌లెట్ అందజేస్తున్న కిలివేటి

తడ: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అవినీతికి ఆస్కారం లేకుండా కుగ్రామాల్లోని ప్రతి పేదవారికి సైతం అందుతుండడంతో వారు ఆనందంగా ఉన్నారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. మంగళవారం ఇరకం పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఎమ్మెల్యే బీవీ పాళెం పడవల రేవు నుంచి పడవలో ఇరకం గ్రామానికి చేరుకున్నారు. పంచాయతీకి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇరకం గ్రామంతోపాటు ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి పథకాల లబ్ధి గురించి వారికి వివరించి, బుక్‌లెట్లను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ చిన్న పని చేసుకోవాలన్నా రోజుల తరబడి ఆఫీసుల చుట్టూ తిరిగి విసిగిపోయేవారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో ప్రజలు తమకు కావాల్సిన పనులు తమ గ్రామంలోనే ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయజయరావు, సీఐ వెంకటేశ్వరరెడ్డి, ఎస్ఐ జేపీ శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ కే రఘురెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ఆర్కే సుందర్‌రెడ్డి, నాయకులు కే ఆర్ముగం, వాసు మొదలియార్, శ్రీనివాస మొదలియార్, జీ రత్నం, కే శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పాలన



కలువాయి: బుక్‌లెట్ అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని 18వ వార్డులో మంగళవారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్ భానుప్రియ, నాయకులు డీ శారద, వై విజయలక్ష్మి, జి ఢిల్లీబాబు, పీ ప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్లు వహీద, కె కళ్యాణి, ఏ శ్రీనివాసులురెడ్డి, ఏ శంకరయ్య పాల్గొన్నారు.

సుపరిపాలన వైపే ప్రజల మొగ్గు

కలువాయి: గడప గడపలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన వైపే మొగ్గు చూపుతుందని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కలువాయి సచివాలయం-1 పరిధిలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందజేశారు. వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు బి.అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి, సర్పంచ్ డి.పెంచలమ్మ, పీఏసీఎస్ చైర్మన్ సీ సుబ్బరామిరెడ్డి, పార్టీ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, నాయకులు ఎం యజ్ఞపవన్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే అందరి లక్ష్యం

పెళ్లకూరు: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే అందరి లక్ష్యం అని ఎన్‌డీసీసీబీ చైర్మన్ కే సత్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం సూళ్లూరుపేట, నాయుడుపేట, ఓజిలి, పెళ్లకూరు మండలాలకు చెందిన నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో చిల్లకూరుకు చేరుకుని సత్యనారాయణరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనీల్‌కుమార్‌రెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ వేణుయాదవ్, జేసీఎస్ కన్వీనర్ కుమార్, పోలేరమ్మ ఆలయ చైర్మన్ సిద్ధయ్య, కౌన్సిలర్లు షబ్బీర్, మోహన్, భరత్, చిన సత్యనారాయణ, రత్నశ్రీ పాల్గొన్నారు.

వర్గీకరణకు పోరాడుదాం

పెళ్లకూరు: ఎస్సీ వర్గీకరణ సాధనకు మాదిగలంతా సమాయత్తం కావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గోవిందువాసు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన దొడ్లవారిమిట్ట, పాలచ్చూరు, జంగాలపల్లెలో పాదయాత్ర చేసి, మాదిగలను చైతన్యపరిచారు. నాయకులు సుందరయ్య, మాతయ్య, వెంకటేష్, ప్రసాద్, ప్రవీణ పాల్గొన్నారు.

రూ.1.29 లక్షల టోకరా

పెళ్లకూరు: రుణం మంజూరైంది.. వెంటనే ఫోన్‌పేకి జమ చేస్తామంటూ రూ.1.29 లక్షలు టోకరా పెట్టిన ఘటన మంగళవారం పెళ్లకూరు మండలం చెన్నప్పనాయుడుపేటలో చోటు చేసుకుంది. బాధితురాలు, పోలీసుల కథనం మేరకు.. గ్రామంలోని దళితకాలనీకి చెందిన పసల పోలమ్మకు సోమవారం గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి, మీకు రుణం మంజూరైందని, ఫోన్‌పేకి లింక్ కలపాలని తెలిపాడు. దీంతో ఆమె తన తమ్ముడు రమణయ్యకు ఫోన్ ఇచ్చి మాట్లాడమని చెప్పింది. పోలమ్మకు రుణం మంజూరైందని, వెంటనే డబ్బులు అకౌంట్‌కు బదిలీ చేస్తామని, ఫోన్‌పే లింక్ కలపాని చెప్పడంతో లింక్‌ను కలిపారు. దీంతో పోలమ్మ అకౌంట్ నుంచి రూ.1.29 లక్షలు విత్‌డ్రా చేశారు. దీంతో ఆమె మంగళవారం స్థానిక పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

ప్రజలను మభ్యపెట్టేందుకే ప్రాజెక్టుల సందర్శన



వెంకటగిరి: మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



రాపూరులో ర్యాలీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వెంకటగిరి: ప్రజలను మభ్యపెట్టేందుకే టీడీపీ అధినేత చంద్రబాబు ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమం సాగుతుందని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. నేదురుమల్లి నివాసంలోని ఆయన కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్ భానుప్రియ, దొంతుశారద, జి ఢిల్లీబాబు, పీ దశరథరామిరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీవి అరాచక రాజకీయాలు

డక్కిలి: టీడీపీ అధినేత చంద్రబాబుకు రాజకీయంగా మనుగడ లేదని అర్థం కావడంతో అరాచక రాజకీయాలకు పాల్పడుతున్నాడని వైఎస్సార్‌సీపీ శ్రేణులు మండిపడ్డాయి. మంగళవారం డక్కిలిలో పుంగనూరు ఘటనపై నిరసన తెలుపుతూ వైఎస్సార్ సీపీ నేతలు ర్యాలీ చేశారు. నేతలు సీహెచ్ శంకరరెడ్డి, సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ జీ రాజశేఖర్, వైస్ ఎంపీపీ జీ చంద్రశేఖర్‌రెడ్డి, పీ జగన్‌మోహన్‌రెడ్డి, ఎం.నారాయణరెడ్డి, డీ రవీంద్రారెడ్డి, కే వేణుగోపాల్ పాల్గొన్నారు.

రాపూరులో ర్యాలీ

రాపూరు: వైఎస్సార్‌సీపీ నాయకులు నిరసన ర్యాలీ చేపట్టారు. వైఎస్సార్ సీపీ నాయకులు పీ మధుసూదన్‌రెడ్డి, డీ లక్ష్మీనారాయణరెడ్డి, జీ వెంకటేశ్వర్లు, సర్పంచ్ జయమ్మ, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, శశిరెడ్డి, ఖాదర్ బాషా, వరబాబు, రమణయ్య పాల్గొన్నారు.

మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ దీపిక

నాయుడుపేటటౌన్: మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చైర్‌పర్సన్ కే దీపిక అన్నారు. పట్టణంలోని ఏటిగట్టు కాలనీ వద్ద సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఆమె ప్రారంభించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 13 సచివాలయాల పరిధిలో సుమారు రూ.2.60 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఐ శ్రీ వాసరావు, నాయకులు బీ మల్లికార్జునరెడ్డి, కే జయరామయ్య, జీ సిద్ధయ్య, కే చెంచయ్య ఏ బాబు, పీ రాహుల్, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

8 మంది జూదరుల అరెస్టు

పెళ్లకూరు: మండలంలోని బంగారంపేటలో పేకాట స్థావరాలపై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు చేసి, 8 మంది జూదరులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.3,400 నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడినవారిలో శివకుమార్, మణెయ్య, సురేష్, నాగరాజ, శంకర్, బత్తెయ్య, సుబ్రమణ్యం, గౌస్‌బాషా ఉన్నారు.

10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ

సైదాపురం: మండలంలోని మలిచేడు, తలుపూరు, గిద్దలూరు పంచాయతీల్లో మూడు వార్డులకు నిర్వహించనున్న ఎన్నికలకు సంబంధించి ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఏఓ పురుషోత్తం శివకుమార్ తెలిపారు.


జనన ధ్రువీకరణ పత్రాల పంపిణీ

గూడూరురూరల్: ఆర్డీఓ కిరణ్‌కుమార్ చదువుకునే గిరిజనుల పిల్లలకు మంగళవారం ఆధార్ కార్డు, పుట్టిన తేదీ సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం గిరిజన చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. తరువాత గాంధీనగర్ సమీపంలోని జగనన్న లేఅవుట్‌లో ఈద్గా నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని తహసీల్దార్ లీలారాణితో కలిసి పరిశీలించారు.

వలంటీర్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

సైదాపురం: మండలంలోని లింగనపాళెం, చాగణం, రామసాగరం పంచాయతీల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టుల భర్తీకి స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు, ఏఓ శివకుమార్ అభ్యర్థుల ధ్రువ పత్రాలను పరిశీలించి, ఇంటర్వ్యూలు నిర్వహించారు.

గణిత ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా భాస్కర్‌రెడ్డి



వెంకటగిరి: ఆంధ్రప్రదేశ్ గణిత ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెంకటగిరికి చెందిన గంగలపూడి భాస్కర్‌రెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమవారం జరిగిన ఎంపీఎంఎఫ్(ఆంధ్రప్రదేశ్ మాథ్స్ ఫోరం) రాష్ట్ర అధ్యక్షుడు ఏ నరసింహారెడ్డి, గౌరవాధ్యక్షుడు జే నారాయణస్వామి, ఎస్ త్రినాథ్‌రావు, కోశాధికారి పి దుర్గారావు అధ్యక్షతన జరిగిన కమిటీ సమావేశంలో తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.



